అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తాం

బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 24: అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లక్రిక్రల్, రోడ్ల విస్తరణ కోసం ప్రభుత్వం రూ.1.19కోట్లను మంజూరు చేసిందని అన్నారు. విద్యుత్ సరఫరాను మెరుగుపరచడానికి సింగిల్ ఫేస్ నుంచి త్రీ ఫేజ్‌కు మార్చడంతో పాటు కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఐజీ చౌరస్తాలో రోడ్డు విస్తరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు. రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు ఉండవని అన్నారు. ఇప్పటికే సుభాష్‌నగర్ వద్ద కల్వర్టు పనులు యుద్ధప్రాతిపదిన జరుగుతున్నాయని, అభివృద్ధిపనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, రమేష్, అనిల్‌కిశోర్, పరమేష్, నరేందర్ రెడ్డి, చరణ్‌గిరి, శోభన్ బాబు, ప్రేమ్‌కుమార్, సయ్యద్ మోసిన్, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

చిలుకానగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్

రామంతాపూర్,మార్చి 24:సీసీరోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. సోమవారం చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో సుమారు రూ.62 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, జగన్, నారాయణరెడ్డి, మహేందర్, శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య, సభ్యులు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

నేడు తైబజార్ వేలం

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 24:దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో 2025-2026 సంవత్సరానికి తైబజార్ బజార్ వేలం ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. తైబజార్ బజార్ వేలంలో పాల్గొనే ఆసక్తి గల అభ్యర్థులు 25న ఉదయం 9:00 నుంచి 10:30 వరకు దరఖాస్తు ఫీజు చెల్లించాలని అన్నారు. దరఖాస్తు ఫీజు రూ . 1000/,దారావత్తు రూ. 1,50,000/చెల్లించి . ఉదయం 11:30 వరకు వేలం పాటలో పాల్గొనాలని కమిషనర్ సూచించారు.

ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 24: ప్రతి దరఖాస్తును క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి 99 వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలోడీఆర్ఓహరిప్రియ,అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తాం

మల్కాజిగిరి: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. సోమవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ కార్యాలయాల్లో ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూ ఎండకాలంలో నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పారిశుధ్య విభాగం, టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్, హార్టికల్చర్ సంబంధించి మౌలిక వసతులు కల్పించాలని ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డి,ఈఈలక్ష్మణ్ పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్‌లో మూడు ఫిర్యాదులు

కాప్రా:కాప్రా సర్కిల్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ కమిషనర్ జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులన్నీ టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందినవే కావడం విశేషం. కాప్రా డివిజన్ ప్రథమపురి కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా కార్ కూలింగ్ ఏసీవర్క్‌షాప్ నిర్మాణం చేస్తున్నారనీ, ఇదే కాలనీలో రోడ్డును ఆక్ర మించి అక్రమంగా మరో నిర్మాణం చేపట్టారనీ, వీటి పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఓ ఫిర్యాదు అందింది. అలాగే చర్లపల్లి డివిజన్లో జరుగుతున్న అక్ర మ నిర్మాణంపై మరో ఫిర్యాదు అందింది. ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని బిసి జగన్ అధికారులను ఆదేశించారు.

అధికారులకు కలెక్టర్ ఆదేశం

మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తున్న డీసీ రాజు

ప్రజావాణిలో ఫిర్యాదులను పరిశీలిస్తున్న కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్

ఘనంగా మల్లన్న కల్యాణం

మల్లన్న కల్యాణంలో పాల్గొని డోలు వాయిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, మార్చి 24: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పూడూరు గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం మల్లన్న స్వామి కల్యాణం ఘనంగా జరిగింది. అనంతరం అగ్ని గుండాలు, బోనాల ఊరేగింపు నిర్వహించారు. మంగళవారం ఈ కల్యాణోత్సవానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు.

ఆయనకు ఉత్సవ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి, గొంగడి, మేక పిల్లతో సత్కరించారు. అనంతరం రూ.16 లక్షలతో నిర్మించిన యాదవ సంఘం సామూహిక భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ సర్పంచ్ బాబుయాదవ్, నాయకులు జగన్ రెడ్డి, రాజశేఖర్, యాదవ సంఘం నాయకులు నర్సిం హ యాదవ్, శ్రీశైలం యాదవ్, గోపాల్ యాదవ్, కృష్ణ యాదవ్, మల్లేశ్ యాదవ్, జనార్దన్, శశికుమార్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున టెంట్ హౌజ్ యజమానికి సోమేశ్ యాదవ్ భక్తులకు అన్నదానం చేశారు.



అసెంబ్లీకి విద్యార్థులు

మల్కాజిగిరి : మల్కాజిగిరి సర్కిల్ రైల్వే క్వార్టర్స్‌లోని ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు సోమవారం శాసనసభ వ్యవహారాల గురించి తెలుసుకోవడానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాలతో అసెంబ్లీకి వెళ్లారు.

దివ్యాంగులకు యూడీఐడీలు జారీ చేస్తాం

కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 24: దివ్యాంగులకు యూనిక్ డిజబిలిటీ ఐడీలను జారీ చేయనున్నట్లు అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా తెలిపారు. ఐడీహెచ్ సమావేశ మందిరంలో సోమవారం దివ్యాంగులకు యూనిక్ డిజబిలిటీ ఐడీకార్డు (యూడీఐడీ) కార్డులను జారీ చేసే అంశంపై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివ రావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ సదరం ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు యూనిక్ డిజబిలిటీ ఐడీ కార్డు పొందాల్సి ఉంటుందన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాంబశివరావు మాట్లాడుతూ ఇప్పటి నుంచి సదరం సర్టిఫికెట్లు పొందాలంటే నిక్ డిజబిలిటీ ఐడీ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. యూడీఐడీ ప్రక్రియను ఆయన వపర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మీ-సేవా ఆపరేటర్లు నమోదు ప్రక్రియపై అవగాహన పొంది, జిల్లాలోని దివ్యాంగులకు యూనిక్ డిజబిలిటీ యూడీఐడీ వెబ్ సైట్‌లో వివరాలు నమోదుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మెడికల్ సూపరింటెండెట్లు, జీహెచ్ఎంసీ, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు,ఏపీవో, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది, జిల్లాలోని దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు

జవహర్‌నగర్, మార్చి 24: చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు సొంతమవుతుందని, జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు సీఆర్‌పీఎఫ్ విద్యార్థులు ఎంపికవ్వడం అభినందనీయమని ప్రిన్సిపాల్ డి. అపర్ణ అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ డి. అపర్ణ, ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులకు సోమవారం పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. అనంతరం జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన 9మంది విద్యార్థులను సన్మానించారు. ఈనెల 28 నుంచి 30వ రకు ఛత్తీస్‌ఘడ్‌లోనిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హరిశంకర్, హెచ్ఎం ఆశాజీకుమార్, ఉపాధ్యాయులు వెంకటరాజు, కిశోర్‌కుమార్, గోపాలకృష్ణ, చంద్రశేఖర్, నయీమ్, వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్, వినోద్, మన్మదరావు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కోడింగ్ విభాగంలో శిక్షణ

రామంతాపూర్,మార్చి 24 : నిరుద్యోగ యువతకు అప్పటెక్ మహింద్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4నెలల పాటు మెడికల్ కోడింగ్ విభాగంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు హబ్సిగూడ సెంటర్ సమన్వయ కర్త పురుషోత్తం గోపి తెలిపారు. సోమవారం హబ్సిగూడలో కోర్సులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు శిక్షణ కోసం 20 నుంచి 27 ఏండ్ల వరకు, బీఎస్సీ, ఎంఎస్సీ,బీఫార్మా,ఎంఫార్మా,బికామ్ ఎంకామ్ విభాగాల్లో ఉత్తీర్ణులైన యువతకు శిక్షణ ఇస్తున్నామన్నారు.మెడికల్ కోడింగ్,మెడికల్ టెర్మినాలజీ,ఎమ్మెస్ఆఫీస్, స్పోకెన్ ఇంగ్లీష్,తదితర కోర్సులకు శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు 91544990132, 915 4990131కు సంప్రదించాలన్నారు.ఈనెల25లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 1 నుంచి క్లాసులు ప్రారంభమవుతాయన్నారు.

మోక్షధృతికి ఉత్తమ కళాకారినిగా అవార్డు



న్యూఢిల్లీలో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో అవార్డు అందుకుంటున్న నృత్య కళాకారిణి మోక్ష ధృతి

ఘట్‌కేసర్,మార్చి 24: ఉగాది పురస్కారాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి న్యూఢిల్లీలో జరిగిన కూచిపూడి నృత్య పోటీల్లో అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన నృత్యకళాకారుని మోక్షధృతి అవార్డు అందుకుంది.న్యూఢిల్లీలోని రాజా రామ్మోహన్ రాయ్ మెమోరియల్ హాల్‌లో ఆదిలీల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆదినారాయణ నేతృత్వంలో కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన మోక్ష ధృతి అత్యంత ప్రతిభ పాటవాలను ప్రదర్శించి ఉత్తమ కళాకారిణిగా అవార్డు అందుకుంది. ఆదిలీల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, లహరి నృత్య నికేతన్ కూచిపూడి డాన్స్ అకాడమీ చైర్‌పర్సన్ డాక్టర్ పి.ఝాన్సీరామ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మరిన్ని నృత్య ప్రదర్శనలు ఇచ్చి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

జవహర్‌నగర్, మార్చి 24: జవహర్‌నగర్‌ను మురుగు రహిత నగరంలా తీర్చిదిద్దుతున్నామని మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కార్పొరేషన్ పరిధి కేఎన్ఆర్‌కాలనీలో కాల నీవాసుల సహకారం, రెడ్డిశెట్టి శ్రీనివాస్ సొంత నిధులతో సోమవారం రూ. 10లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బాల్‌రాజ్, అశోక్ గుప్తా, మాధవ్, రాములు, రాజుగౌడ్, శంకర్, శ్రీనివాస్, మోహన్, రాజు, యాదలక్ష్మి, యాకమ్మ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం

రామంతాపూర్,మార్చి 24: రామంతపూర్‌లోని నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయ అభివృద్ధికి సోమవారం దొడ్డి అశోక్ గుప్తా శ్రీదేవి దంపతులు 1,11,11 రూపాయలు, సంబుపాండయ్య జయమ్మ గుప్తా రూ.51,000 విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో మురళీధర్ నాయర్ రాజిరెడ్డి నరసింహ కురుమ, రామేశ్వర్ గౌడ్ అరుణ్ సాయి పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

పీర్జాదిగూడ మార్చి 24: వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీ సుల కథనం ప్రకారం....నిర్మల్ జిల్లా దిల్వార్‌పూర్ మం డలంసమునధరపల్లి గ్రామానికి చెందిన జంగం రాజన్న (58) ఈనెల 16న బోడుప్పల్ శ్రీలక్ష్మీనగర్ కాలనీలో ఉంటున్న తన బంధువుల ఇంటికి వచ్చాడు. శనివారం ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో పాటు తన గ్రామానికి కూడా చేరుకోలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో సోమవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

మల్లాపూర్, మార్చి 24: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన వేడుకల్లో ఆయన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళలు సమాజానికి మూలస్తంభాలని వారు కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఉందని అన్నారు. ప్రతి మహిళకు గౌరవం, సమానత్వం, ప్రోత్సాహం అందించేందుకు మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గౌడ సంఘం నాయకులు

కాప్రా/ఉప్పల్: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సైనికపురిలోని ఆయన నివాసంలో ఉప్పల్‌కు చెందిన గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్మశానంలో ప్రహరీ నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకోవాలనిఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, గౌడ సంఘం నాయకులు పల్లె రాజుకుమార్, నిరంజన్, భాస్కర్,అర్జున్, నవీన్, భరత్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చీర్యాల్ ఉన్నత పాఠశాలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కీసర, మార్చి 24: దమ్మాయిగూడ మున్సిపాలిటీ చీర్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలో 1999-2000 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. పదవ తరగతి పూర్తి అయ్యి 25 సంవత్సరాలు పూర్తి కావడంతో యాద్గార్‌పల్లిలోని శుభం గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు.

ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, తెలుగు పండిట్ సరళ, గణిత మాస్టర్ ప్రభాకర్‌రావులతో పాటు 1999-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

లాల్‌గడిలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రగతి మహా విద్యాలయ విద్యార్థులు

శామీర్‌పేట,మార్చి 24: విద్యార్థి దశ నుంచే విద్యా బుద్ధులతో పాటు నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని డాక్టర్ శోభారాణి సూచించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రగతి మహావిద్యాలయ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంప్‌ను లాల్‌గడి మలక్‌పేట గ్రామంలో సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ తంతాగే, స్కూల్ ఇన్‌చార్జి సురేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంస్కృతి టౌన్‌షిప్‌లో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

మేడ్చల్,మార్చి24: పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్ ప్రస్తుత అసోసియేషన్ ప్రతినిధులు అధికార పార్టీ నాయకులతో కలిసి అరాచకాలు చేస్తూ టౌన్‌షిప్ వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని టౌన్‌షిప్ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.అధ్యక్షుడు బి.హరిప్రసాద్‌రావు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కనీసం టౌన్‌షిప్ వాసులు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడా నికి కూడా అసోసియేషన్ నుంచి అనుమతి లేకుండాపోతుందనిఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత అసోసియేషన్ కార్యదర్శి, ఇతర ప్రతినిధులు, అధికార పార్టీ నాయకుల మద్దతుతో టౌన్‌షిప్ వాసులపై పోలీసులతో కలిసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. టౌన్‌షిప్ మహిళపై అసోసియేషన్ ప్రతినిధి దాడి చేసి గాయపర్చినా ఇప్పటి వరకు పోలీసులు చర్యలు తీసుకోలేదని వాపోయారు. మొదట హరిప్రసాద్ రావు అధ్యక్షుడని ప్రకటించినా, అనంతరం మరో అధ్యక్షుడు గెలిచాడని అసోసియేషన్ కార్యదర్శి అధ్యక్షుడి కార్యాలయానికి తాళం వేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. తమ డబ్బులతో అసోసియేషన్ నడుపుతూ తమకు ఇబ్బందులకు గురిచేస్తున్న అసోసియేషన్ వద్దని నిర్ణయించారు. ఈమేరకు ఓనర్లు అందరు ప్రత్యేక సాధారణ సమావేశం నిర్ణయించి తిరిగి ఎన్నికలు జరుపాలని తీర్మానించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు,మాజీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, టౌన్‌షిప్ వాసులు శంకర్, మూర్తి, శాస్త్రి,జ్యోతి,ప్రతిభ పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ క్లబ్ డిస్టిక్ట్ కన్వెన్షన్

కాప్రా మార్చి 24: లయన్స్ క్లబ్ డిస్టిక్ట్ 320సీ డిస్టిక్ట్ కన్వెన్షన్ మద్దూరి స్వరూపరెడ్డి గార్డెన్స్‌లో డిస్టిక్ట్ గవర్నర్ వెన్నెల కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాస్ట్ ఇంటర్నేషనల్ డిస్టిక్ట్ గవర్నర్ ఆర్. సునీల్ కుమార్ హాజరయ్యారు. ఫస్ట్ డిస్టిక్ట్ మహిళ గవర్నర్ ఎస్. గీత సమావేశాన్ని ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్, డిస్టిక్ట్ పీఆర్వో పజ్జురి పావని మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ పేదలను గుర్తించి వారికి సేవలు అందించడంలో లయన్స్ క్లబ్‌లు ముం దుండి ప్రశంసలు పొందుతున్నాయన్నారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన డిస్టిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డి , ఫస్ట్ డిస్టిక్ గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి సెకండ్ డిస్టిక్ట్ గవర్నర్ మాడ సురేష్‌కుమార్, ఫస్ట్ డిస్టిక్ట్ మహిళ గవర్నర్ లయన్స్ గీత, పాస్ట్ డిస్టిక్ట్ గవర్నర్లు కే హరీశ్‌రెడ్డి,వెంకటనారాయణ రెడ్డి, కే కృష్ణమూర్తి , బి వెంకటేశ్వరరావు, రమేశ్ లక్ష్మణ్, భాస్కర్ రెడ్డి కేఎన్ రెడ్డి, రమేశ్ కస్తూరి, సూర్యనారాయణ,బీఆర్‌రావు, జిల్లాల డిస్టిక్ గవర్నర్లు ఫాస్ట్ డిస్టిక్ట్ గవర్నర్లు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

అప్పుల బాధ యువకుడు ఆత్మహత్య

ఘట్‌కేసర్, మార్చి 24: అప్పుల బాధతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి అవుషాపూర్‌లో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. అవుషాపూర్‌లో భూపాల్ సింగ్(30) రాజస్థాన్ నుంచి ఆరు సంవత్సరాల క్రితం వచ్చి కూరగాయల షాపు నిర్వహిస్తూ భార్య కూతురుతో నివాసం ఉంటున్నాడు. ఇటీవల ఆర్థిక సమస్యలు ఎక్కువ కావడం, అప్పులు ఇచ్చినవాళ్లు అడుగుతుండడంతో మనస్తాపానికి గురై సోమవారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీబీనగర్‌లోని కూరగాయల దుకాణానికి వెళ్లి మధ్యాహ్నం వచ్చిన భార్య తలుపు తీసి చూడగా ఉరేసుకొని మిగతాజీగా ఉన్నాడు. చుట్టుపక్కల వారి సాయంతో పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఉండాలి

ఘట్‌కేసర్‌లోని హోలీ ఫెయిత్ గ్రామర్ హైస్కూల్‌ను పరిశీలిస్తున్న డీసీపీ వెంకటరమణ

ఘట్‌కేసర్, మార్చి24: పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండాలని మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ సూచించా రు. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిపర్యవేక్షణ ఉండాలన్నారు. బందోబస్తు ఏర్పాట్లపై ఘట్‌కేసర్ పోలీసులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఘట్ కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

పీఎస్‌లో లొంగిపోయిన ఘరానా దొంగ

ఉప్పల్, మార్చి 24: ఘరానా దొంగ ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ సైదులు కథనం ప్రకారం.. ఉప్పల్ భగాయత్‌కు చెందిన ఆకుల రాజు అలియాస్ రాజు అలియాస్ రాజు గౌడ్ అలియాస్ రాజు ముదిరాజ్ అలియాస్ రాజు యాదవ్ అలియాస్ రాజు రెడ్డి అలియాస్ రాజు ఠాకూర్ అలియాస్ రాజు పటేల్ అలియాస్ రాజు ఖాన్ అలియాస్ రాజు సర్దార్ అలియాస్ రాజు సింగ్ అలియాస్ రాజు అలియాస్ రాజు అలియాస్ రాజు